


తండ్రి యిచ్చిన టెలిగ్రాం అందుకున్న గోపీకృష్ణ వెంటనే బయలుదేరి యింటికి వచ్చేశాడు ఒకటే ఖంగారు పడిపోతూ.

వాకిట్లోకి ఎదురైన మేనమామ గోపీకృష్ణని చూస్తూనే "ఓ బావా! వచ్చేపే రయ్యా నా అల్లుడూ! నే చెప్పలా, వృత్త



రాలకి పూడి పడతాడా! ఓ టెలిగ్రాం పారెయ్యి—దెబ్బకి దెయ్యం కుదిరినట్లు రెక్కలు కట్టుకు వాలకపోతే నా పేరు కామయ్యే కాదని ఛాలెంజ్ చేసి చెప్పానా? గోపీ నే చెప్పినట్లుగా టంఛనుగా వూడి పడ్డాడు. గనుక మిగతా పనులన్నీ చకచకా కానీయండయ్యా! ఇదిగో మన పందెం మాట మరవకు అర కిలో లంక పుగాకిలాపారేయవయ్యా బావగారూ!"

చేతిలోని హేండ్ బాగ్ పాలేరు కుర్రాడు అందుకుంటుంటే యాంత్రికంగా యిచ్చేసి యింటి వాతావరణం అంతా కలయజూస్తూ "అంతా బాగున్నారా మామయ్యా! నాన్న

ఏరీ....అమ్మా!''

మేనమామ ఏదేదో అంటూన్నా అర్థం కాక తెల్లముఖం వేసుకు చూస్తూ నిల్చున్నాడు గోపి.

''అల్లుడా! అందరం క్షేమం. అక్కా! యింకా లోపల ఏం జేస్తున్నావమ్మా.... ఇదిగో నీ పుత్ర రత్నం.''

గోపి తల్లి కాంతమ్మ పరుగు-పరుగున వచ్చి కొడుకుని కౌగలించుకుంది.

''ఎన్ని పుత్తరాలు రాసినా రాకుండా యిన్నాళ్లు ఎలా వుండ బుద్ధి అయిందిరా? రా లోపలికి .. కాళ్ళు కడుక్కో. కాఫీ తెస్తా!'' తల్లి లోపలికి నడిచింది.

తండ్రి కొత్త దగ్గరకొచ్చి ''ఎన్నాళ్ళు శలవు పెట్టావురా?'' అన్నాడు కొడుకుని ప్రేమగా చూస్తూ.

''రెండు రోజులు.''

''రెండు రోజులెలా సరిపోతుంది? మరో వారం శలవు రాసి పడెయ్యి.''

''ఎందుకూ? ఇంతకీ నన్నిలా అర్జెంటుగా రమ్మని టెలిగ్రాం ఎందుకిచ్చినట్లూ?''

''ఎందుకేమిటి! నీతో బోలెడంత పని వుంది. ఆ విషయం తర్వాత ముందు స్నానం కాఫీ అదీ తీసుకో!'' అంటూ వెళ్ళిపోయాడు ఆయన.

ఇంట్లో ఎవరెవరో బంధువులు చాలా మందే వున్నారు. ఒక్కొక్కరూ వచ్చి పలకరిస్తూన్నారు. గోపీకి మహా చికాకే వచ్చింది. స్నానం చేసి డాబా మీదకి వెళ్ళి ఆరుబయట వాలుకుర్చీలో పడుకుని తల్లికి కబురు పంపాడు.

కాంతమ్మ ''ఏమిటిరా నాయనా!'' అంటూ వచ్చి కూర్చుంది.

''ఇందరు చుట్టాలూ కట్టగట్టుకుని ఒకే సారి యిల్లు నిండిపోయేలా వచ్చారు. ఎందుకమ్మా?'' విసుగ్గా ముఖం పెట్టి అడిగాడు.

''అదేమిటిరా అలాగంటావూ! సిద్ధాంతి మరో మంచి ముహూర్తం లేదని రెండు రోజుల్లోనే మంచిది వుందని 'లగ్నం' పెట్టాడు. అందుకని ఏర్పాట్లన్నీ యిక్కడే చేయించేస్తే బాగుంటుందని ఆలోచించి యాకంగా రెండూ....''

తల్లి మాట పూర్తి కాకుండానే కోపంగా అన్నాడు. ''మళ్ళీ ఎవరి పెళ్ళి చేస్తున్నారు?''

''నీ ప్రశ్న నా ముఖంలా వుంది. ఒక్క పెళ్ళికేనా 'లగ్నం' పెట్టేది. గృహ ప్రవేశానికి, పిల్లలని బడిలో వెయ్యటానికి వడుక్కి, పెళ్ళికి, సోభనాలకి....ఇలా చెప్పాలంటే ఎన్నింటికో - మంచి రోజు చూడాలిగా!''

''నువ్వు చెప్పే ఏ ఒక్క అవసరం లేదు కదమ్మా! మరెందుకిప్పుడీ హడావిడి అంతా?''

''అవుసరం మనకే....అంటే నీ

కోసమే యిదంతా....పదేళ్ళ పిల్ల మెడలో మంగళసూత్రం కట్టి ఒక్కసారి తప్ప మళ్ళీ వాళ్ళ గడప తొక్కావా? అలా వెళ్ళి యిప్పటికి మూడేళ్ళు దాటిపోయింది. ఎన్ని సార్లు రమ్మని రాసినా విన్పించు కున్నావా? మామాట ఖాతరు చేస్తున్నావా? కోడలు పుష్పవతి అయి రెండేళ్ళు దాటి పోతోంది. ఇంకా ఎన్నాళ్లు వూరుకుంటాం. చెప్పు? మొన్నటికి మొన్న ఆ హోటలు మెతుకులు సరిపడక వారం రోజులు పడక రంగన్న దిండు చేత్తో పట్టుకుని అడి గాడు.

"అది కూడా వేసి, పరుపు వెయ్యి. రంగన్నా!...." మెల్లగా పిల్చాడు.

"ఏంటి బాబూ!" ఎంతో చనువుగా అడిగాడు రంగన్న. రంగన్న ఆ యింట్లో ముప్పైయ్యేళ్ళ బట్టీ నౌకరీ చేస్తున్నాడు. గోపీకి అతనంటే చాలా యిష్టం.

"రంగన్నా! 'పుష్పవతి' అవటం అంటే ఏమిటి?"

---

మూడు ముళ్లు - వైవాహిక జీవితానికి పవిత్ర సూచన!

వయస్సులో తేడావున్నా, అయిష్టతకు దారితీసినా వారిరువురూ భార్యా భర్తలే!!

---

పెట్టానని వుత్తరం రాశావా?" అలా ఏదేదో చెప్పుకు పోతోంది శాంతమ్మ.

'పుష్పవతి అయింది' అంటే....ఈ పదానికి అర్థం తెలియక అలా అని, దాని కర్థం ఏమిటని తల్లిని అడగలేక వూరు కుండి పోయాడు.

శాంతమ్మని ఎవరో పిలవటంతో వెళ్ళి పోయింది. గోపీ అలా ఆలోచిస్తూ పడు కునే వున్నాడు.

"బాబుగారూ! దిండు ఒకటేనా? ఇది కూడా ఎయ్యమంటారా?" నౌకరు

రంగన్న మొదట తెల్లబోయాడు ఎంతో పెద్ద చదువులు చదువుతున్న చిన్న దొర ఓ చిన్న మాటకి అర్థం తెలియక ఓనమాలు రాని తనని నిజంగా తెలియకే అడుగుతున్నాడా....? గోపీ ముఖంలోకి పరీక్షగా చూసి—నిజమే! అర్థం చేసుకో లేక పోయాడనే నమ్మకం కల్గి "చిన బాబూ! 'పుష్పవతి' అంటే ఆడపిల్ల... అదే-ఈడొచ్చిన పిల్ల....పెద్దపిల్ల అయి పోవాలి గందా! అప్పుడూ....అంటే పెద్ద మడిసి అవటం అన్న మాట....అంటే - అంతే....మరేమో మీరేమో పూర్వంలాగా

పదేళ్ళ పిల్లకి 'సూత్రరం' ముడేశారు గంటా! ఆ పిల్ల ఆ తర్వాత అయిందయ్యే! అప్పుడేంటో 'నచ్ఛత్రం' మంచిది కాదంట. అందుకనీ మీరు బాపనయ్య మంత్రాలు చెప్తా వుంటే ఆ పిల్ల పక్కన-కూకుని....ఏందో శాంతి...."

గోపీకి యిప్పటికి పూర్తిగా అర్థమైపోయి ముఖం సిగ్గుతో క్షణం కంది పోయింది. ఛి-ఛీ....అనుకుని వెంటనే పైకి అనేశాడు.

''సరే....సరే....నువ్వు క్రిందకి వెళ్ళిపో!''

రంగన్న అదేం విన్పించుకోకుండా ఇంకా యేదేదో చెప్పేస్తున్నాడు

''ముందు నిన్నిక్కడ నించి వెళ్ళమని చెప్పానా!''

యజమాని గొంతులోని కరుకు ధనం గ్రహించిన రంగన్న 'బాబోయ్' అనుకుంటూ క్రిందకు పరుగు తీశాడు.

గోపీ మంచం మీద వాలి తల క్రింద చేతులుంచుకొని ఆకాశంలోకి తదేకంగా చూస్తూ ఆలోచిస్తున్నాడు చందమామ [illegible] తునకల మాటున దోబూచు లాడు [illegible]డు.

[illegible] కొన్ని [illegible] భాషలోని పదాలకే అర్థము తెలి[illegible] నేను ఎంత విజ్ఞానాన్ని [illegible] 'మె[illegible]' అయింది అంటే వెంటనే అర్థమైపోయి వుండేది.


ఓహో.... యేమిటీ చిన్న విషయానికింత న్యూసెన్సు. విసుగు వచ్చేసింది అతనికి. తన వివాహ జ్ఞాపకాలు గుర్తుకొస్తే చాలు చేదుతిన్నట్లయిపోతుంది మనస్సు. అందుకే ఆ జ్ఞాపకాలని వీలైనంతవరకూ మర్చి పోవటానికి ప్రయత్నిస్తాడు. కాని అది సాధ్యంకాదు. అప్పుడప్పుడు ఈ జ్ఞాపకాలు అతన్ని బాధ పెడుతూ వుంటాయి.

వివాహం ప్రతి వ్యక్తికీ ఓ మధుర స్మృతి. కాని నాకు....నాకు.... నిజంగా నేనెంత దురదృష్టవంతుడిని. అందం వుంది. ఆస్తివుంది. చదువుంది. స్వచ్ఛమైన మనస్సుంది. లేనిదల్లా అదృష్టం. దురదృష్టవంతుడిని కాకుంటే అలా హటాత్తుగా నాన్నగారెవరో మిత్రుడికి మాట ఇచ్చేశారని దానికి నా జీవితం బలిచేసి ఓ పదేళ్ళ పిల్ల మెడలో మంగళ సూత్రం కట్టిస్తారా?

ఇలా ఆలోచిస్తున్న గోపీకృష్ణకి తన వివాహం ఆ తర్వాత జరిగిన సంఘటనలూ వరసగా గుర్తుకొస్తున్నాయి.

బి. యస్ సి ఫష్టు క్లాసులో పాసైన్నట్లు రిజల్ట్సు రావటం తనతో సంప్రదించకుండానే తండ్రి పెళ్ళికి లగ్నం పెట్టటం ఒకేసారి జరిగింది.

ఎక్కడో అరణ్యంలో రైల్వేలో వుద్యోగం చేస్తూన్న ప్రసాదరావూ తన తండ్రీ ప్రాణ స్నేహితులట. ఇద్దరూ వియ్యమందాలని దేవుడి యెదుట ప్రమా




ణం చేసుకున్నారట. అది ఈ నాడు యదార్థం కావాలి అంటారు కామేశ్వర్రావు గారు.

"నేను పెళ్ళికాగానే కొడుకుని కన్నాను. కానీ ప్రసాదరావు గారి శాస్త్ర [illegible]ంగా ఆడపిల్లని కన్నాడు, ఏం చేస్తాం అందుకే యిద్దరికి పన్నెండేళ్ళ వ్యత్యాసం వుంది. ఇదంతా భగవంతుడి అభీష్టమే తప్ప నాదేం లేదు. ఈ పెళ్ళి జరిగి తీరాలి" అంటాడు కామేశ్వరరావు. శాంతమ్మ ఇటు భర్తకి గానీ. అటు కొడుక్కి గానీ చెప్పలేక సతమతమై పోతోంది

"నేనీ పెళ్ళి చస్తే చేసుకోను. చేసుకోనంతే చేసుకో..." మొండిపట్టు పట్టాడు గోపీ. శాంతమ్మ తమ్ముడి వంక కన్నీళ్ళతో ప్రార్థించింది.

"ఈ సమస్య ఎలాగోలా పరిష్కరించరా తమ్ముడూ!" అని.

బావగారి మొండిపట్టు [illegible].. ఈ పెళ్ళి జరక్కపోతే [illegible]తంగా చస్తా

దట ఆయన. ఆయన అన్నంత పని చెయ్యగల సమర్థుడు. ఇంక యెటొచ్చీ గోపీనే బుజ్జగించి ఈ పెళ్ళి జరిగేలా చెయ్యాలి" అని ఎంతకీ గది తలుపులు తీయకున్నా గోపీని బ్రతిమిలాడి తలుపులు తెరిపించి తనూ గదిలోకి వచ్చి ఘడియ బిగించేసి మేనల్లుడిని మెల్లగా వొప్పించ టానికి ప్రయత్నించసాగాడు.

"పిల్లకి కాస్త వయస్సు తక్కువేగాని లక్షణంగా వుంటుంది. నాయనా నీతండ్రి మాటని గౌరవించు నేపెద్ద వాడిని. మీ అమ్మకి కూడా దుఃఖం కల్గిసీయకు. ఈ పెళ్ళి నీకేం బాధకల్గించదురా విను నాయనా మీ నాన్న పరమ మూర్ఖుడు. ఈ పెళ్ళి జరక్కపోతే ఆయన అన్నంత పనీ చేసి తీసాడు. అప్పుడు నీ అమ్మ బ్రతక్క గలదా? ఎన్నో సమయం మించిపోయింది. ఇప్పుడు నీవెంత బాధపడి ప్రయోజనం లేదు గోపీ. నా మాట వింటావుగా." ఇలా యెన్నో చెప్పి గోపీ నోరు నొక్కేసి లగ్నం ఖాయం చేసేశారు.

జ్యోతి తండ్రి ప్రసాదరావు పనిచేసే స్టేషను అరణ్యం మధ్యన. అందుకే గోపీ కృష్ణ ఇంటి దగ్గరే పెళ్ళి చేసే యేర్పాట్లు ఘనంగా జరిగాయి.

కోపం మింగేస్తూ "నీ స్నేహితులకి శుభ లేఖలు పంపుకో." అని యిచ్చినవి విస్సిరికొట్టాడు. ఎవ్వరికీ తెలియ జెయ్య లేదు గోపీ.

పెళ్ళి జరుగుతోంది. మంగళ సూత్రం కట్టేప్పుడు ఓ క్షణం చూశాడు జ్యోతిని. సరిగ్గా ఆ సమయానికే పదేళ్ళ జ్యోతి తన పెద్దపెద్ద కళ్ళని యెత్తి పెళ్ళి కొడుకు వైపు చూసింది.

ఏదో మహా అపరాధం జరిగి పోతూ నట్లు ఓ పెద్ద ముత్తైదువ జ్యోతి నెత్తిన ఒక్కటిచ్చుకుంది. అంతే మళ్ళీ జ్యోతి తలయెత్తలేదు.

జ్యోతి మెడలో మంగళ సూత్రం మూడు ముళ్లూ బిగించి వేసేసి కూర్చు న్నాడు గోపీ. ఒక నిట్టూర్పు విడిచాడు. బంధుజనం పెళ్లి జంటల మీద అక్షింతల వర్షం కురిపించేస్తున్నారు.

## మేనేజర్

● అర్థము

(తన పెద్ద బాసు మేనేజ్ చేసుకుంటూ తను చెప్పే విషయాన్ని నిజంగా నిరూపించేందుకు మేనేజ్ (ప్రొప్రయిటర్ వినని స్థితిలో) చేస్తూ "ఎస్ సార్....నో సర్....ఐయామ్ కరెక్ట్ సర్....అది కాదంటారా సర్....మీదే రైట్ సర్...." వంటి పదాలను కంఠస్థం పెట్టిన గౌరవ కూలీ (ప్రొప్రయిటర్ అడుగుజాడల్లో అతిజాగ్రత్తగా అడుగులు ఎత్తివేసే అనుచరుడు)

గోపీ చుట్టూ చూశాడోసారి. కాస్త దూరంలో ప్రసాదరావూ, కామేశ్వరరావూ గాఢాలింగనంలో తన్మయులై పోతున్నారు. వారి చిన్ననాటి కోరిక ఈనాడు యదార్థమైందనే సంతోషం పట్టలేకపోతూ ఒకరిమీద ఒకరు పన్నీటి వర్షం కురిపించుకుంటున్నారు. కామేశ్వరరావు జరీ అంచు వుత్తరీయం మడతలు సరి చేసుకుంటూ దగ్గరకొచ్చి కొడుకు, కోడలి మీద అక్షింతలు చల్లారు.

కామేశ్వరరావు తన వాగ్దానాన్ని సమయము వచ్చేవరకూ కనీసం శాంతమ్మకి కూడా తెలియనీయక మనస్సులోనే దాచుకున్నా కొడుకు పెరిగి పెద్దవాడౌతున్నాడనే సంతోషం వున్నా ఓవైపు దిగులు పడేవాడు. తన మాటని మన్నిస్తాడో లేదో అని....

ఈ వివాహ విషయం ఎత్తగానే మొదట నిరాకరించి హంగామా చేసినా, తర్వాత తండ్రి వాగ్దానం కోసం తల వంచిన కొడుకు సంస్కారానికి గర్వంగా వెన్ను విరుచుకుంటూ తృప్తిగా గర్వంగా నవ్వారు.

గోపీ మనస్సు 'ఛగ్'మంది.

"తలంబ్రాలు పొయ్యి బాబూ! దోసిలి పట్టు. ఇవి ఆ పిల్ల నెత్తిన పొయ్యాలి." బ్రాహ్మడు వివరంగా చెప్తున్నాడు.

"నాన్సెన్స్....ఈ ఆలవాట్లన్నీ తీసి అవతల పారెయ్యండి. నేను పొయ్యను." విసుక్కుంటూ నీలుక్కు కూర్చున్నాడు. పెద్దలు ఎందరు చెప్పినా విన్పించుకోలేదు.

"పోనీ నువ్వైనా పొయ్యవే జ్యోతీ!" అని ఎవరో ముత్తయిదువ అనడం తడవుగా జ్యోతి గబగబా పసి దోసిళ్ళు ఎత్తి పోసేసింది. గోపీకృష్ణ నెత్తిమీద నుంచి తలంబ్రాల వర్షంలా క్రిందికి జారుతూంటే తీక్షణంగా చూశాడు. చుట్టూ వున్నవాళ్ళు జ్యోతిని ఎంకరేజ్ చేస్తున్నారు. జ్యోతి తలంబ్రాలు పోస్తూనే వుంది.

గోపీ ముఖంలో కత్తివాటుకి నెత్తురు

ప్రొప్రయిటర్

- కాదు

(అవునంటే కాదనిలే....కాదంటే అవుననిలే....మేనేజరు మాటలకు అర్థాలెవేరులే....మందహాసంతో కావ్యాలను పదాల డ్యూయెట్ (సారీ సోలో) పల్లించే 'రైట్' కలవారు (అప్పుడప్పుడు మేనేజర్ని ఈయన దేమేజర్ అని ముద్దుగా పిలుచుకోవటం కద్దు)

చుక్క లేదు. అసలే గుండెలో మండే అగ్నికి ఆజ్యం పోసినట్లైంది. కోపాన్ని దిగమింగేసుకుంటూ పెదవులు బిగించి మధుపర్కం కొంగుతో ముఖాన్ని గట్టిగా తుడుచుకుంటూ అనుకున్నాడు.

ఈ పెళ్ళి నిజంగా నాకే జరుగుతోందా? ఇది కల కాదా?? ఇది కలే అయితే ఎంత బాగుండు. కాదు-ఇది నిజం! పచ్చి నిజం!! బొమ్మలాంటి పిల్ల ఈ క్షణం నించీ నా ధర్మపత్ని. భగవాన్....!

జరుగుతున్నది యదార్థమే అయినా గోపీ మనస్సు 'నిజమే' అని అంగీకరించలేక సతమతమై పోతోంది. పెళ్ళి అంటే నూరేళ్ళ పంట. ప్రతి మనిషికీ ఈ పెళ్ళిని గురించి ఎన్నెన్నో కలలు వుంటాయి. అలాగే గోపీకృష్ణకీ వున్నాయి. ఎందరు పెళ్ళికూతుళ్ళని చూడాలో ఎవరెవరు ఎలా వుంటారో!! ఏ పిల్ల నచ్చుతుందో!! అనుకొని వూహించుకుంటూ ఎన్నెన్నో కలలు కనే తనని ఒక్కసారి విసిరి పాతాళంలోకి గిరాటు కొట్టినట్లు పదేళ్ళ పిల్లతో వివాహం జరుగుతోంది. పన్నెండేళ్ళ వ్యత్యాసం యిద్దరికీ! ఇలా ఆలోచనల్లో తేలి పోతూనే వున్నాడు— గోపీకృష్ణ.

"లేవండి! పెద్దలకి నమస్కరించాలి." పురోహితుడు అక్షింతలు తీసుకుని పెద్దలకి యిస్తూ ఆశీర్వచనం చెప్తున్నాడు. జ్యోతి తల్లికీ, తండ్రికీ నమస్కరిస్తున్న గోపీకృష్ణని ప్రసాదరావు ఆత్మీయంగా గట్టిగా కౌగలించుకున్నాడు. ఆ కౌగిలిలో ఏదో తెలియని మాధుర్యం వున్నా విదిలించుకుని ముందుకు నడిచాడు. జ్యోతి పమిట కొంగుకి తన వుత్తరీయం ముడి పడి వున్నది. జ్యోతి అది లాక్కుంటూ లోపలికి వెళ్ళిపోతోంది. గోపీకృష్ణకి వళ్ళు మండి పైమీది వుత్తరీయం వదిలేశాడు. తన వెనక భర్త వుత్తరీయం క్రింద జీరాడుతూ వెంట వస్తున్న సంగతి ఆ పిల్లకి తెలియనే లేదు. పిల్లలు నవ్వుతూంటే తెల్లబోయి చూస్తోంది.

''అయ్యో-అయ్యో....ఇదేమిటిరా, గోపీ! అలా వదిలేశావ్!" కూకలేస్తున్నారెవరో. గోపి అదేం పట్టించుకోలేదు.

ఇంక భోజనాలు ప్రారంభమైనాయి. పెళ్ళికూతుర్ని పెళ్ళికొడుక్ని దగ్గర దగ్గరగా వడ్డించారు. వడ్డన పూర్తి కాకుండానే వెండి పళ్ళెంలో వడ్డించిన ఓ లడ్డుండ తీసుకు తినేస్తోంది జ్యోతి.

పంక్తిలో కూర్చున్న పెళ్ళికాని ఆడపిల్లలు కిసుక్కుమన్నారు.

అర్థంకాని గోపి ఇటూ అటూ చూసి తర్వాత జ్యోతివైపు చూశాడు.

జ్యోతి చేతిలోని సగం లడ్డూ అతన్ని పరిహసిస్తూ నవ్వినట్లైంది.

అవమానం, కోపం....దిగమింగేస్తూ తల తిప్పేశాడు. పెళ్ళికూతురి తరఫున ఆమె వచ్చి జ్యోతితో మెల్లగా అంది.

"తప్పమ్మా! ఎవ్వరూ తినకముందే నువ్వలా తినకూడదు"

"నాకాకలేస్తోంది...." సగం తిన్న లడ్డూని అలా పట్టుకునే అమాయకంగా అంది

"ఒక్క క్షణం వుండమ్మా!" బ్రతిమిలాడుకోంది ఆమె

"నాకివాళ చద్దన్నం కూడా పెట్టలా!" అంది ఏడుపు గొంతుతో

పాతికేళ్ళొచ్చీ యింకా పెళ్ళిళ్ళు కాని అమ్మాయిలు మళ్ళీ 'కిసుక్కు' మన్నారు.

అవమానంతో వుడికిపోతూ అక్కడ నుంచి లేచి పోవాలనిపిస్తోంది గోపీకి. అది మరీ అన్యాయం! చచ్చినట్లు భరించాల్సిందే! ఈ వెధవ న్యూసెన్సుని. గ్లాసుడు నీళ్ళతో బాటు కోపాన్ని కూడా మింగేశాడు— సంస్కారవంతుడైన గోపీకృష్ణ.

ఆమె జ్యోతికి మరీమరీ చెప్పి లోపలికి వెళ్ళిపోయింది. జ్యోతి క్షణం చుట్టూ చూసి మళ్ళీ అందుకుంది ఓ లడ్డూని.... ఇంక భరించలేక జ్యోతి చేతిమీద ఒక్కటేశాడు గోపి. జ్యోతి అదిరిపోయింది. కళ్ళ నిండా నీళ్లు నిండుకున్నాయి.


"వాంతి వస్తోంది!" అంటూ అక్కడ నించి లేచి వెళ్ళిపోయింది.

"స్టోర్ రూంలో ఒక్కర్తీ కూర్చుని అన్నం తింటోంది పెళ్ళికూతురు...." అంటూ వార్త చేరేసింది గోపీ పినతల్లి కూతురు శాంతి.

* * *

సాయంత్రం మేజువాణీకి అంతా రెడీ చేశారు. గోపీకృష్ణ 'నాకిష్టం లేదిలాంటి వన్నీ' అని ఎంత చెప్పినా విన్పించుకోక తల్లి బలవంతపెట్టి తీసుకొచ్చి ఆడవాళ్ళ మధ్యన కూర్చోపెట్టింది.

మరో అర్ధగంట గడిచినా పెళ్ళికూతురు రాలేదు. రానంటోంది అంటూ గుసగుసలు పోతూన్నారు అమ్మలక్కలు



"మంకు పిల్ల యెలా వేగుతాడో గోపీ" అంటున్నారెవరో.

గోపీ తల్లి శాంతమ్మా జ్యోతి తల్లి సుందరమ్మా జ్యోతిని బొమ్మలా అలంకరించి తీసుకొచ్చారు. వుబికి వచ్చే కోపాన్ని మింగేస్తూ ఒక్కసారి పెళ్ళికూతురు వైపు చూశాడు. జెడ నిండుగా మల్లెమొగ్గలు కుట్టి వంటి నిండా నగలు పెట్టి ఓ జరీ ముద్దలాంటి పట్టుచీరె కట్టి వున్న జ్యోతి విగ్రహంలాకాదు అచ్చంగా కన్యకా పరమేశ్వరీ అమ్మవారిలా వుంది. అలవాటులేని పమిట మాటిమాటికీ పైకి యెగదీసుకోలేక నతమతమై పోతూంది. అంత అవస్థలోనూ ముఖం చిటపట లాడిస్తూ తననే చూస్తూన్న పెళ్ళికొడుకు వైపు భయంగా ఓ సారి చూసి కళ్ళు తిప్పేసుకుంది.

ఆ పెద్దకళ్ళల్లో అమాయకత్వం నిండుకున్న భయం కన్పిస్తోంది.

"తప్పు, అలా చూడకు అతని వైపు సిగ్గులేని పెళ్ళికూతురంటారు" అంటోంది ఒకావిడ జ్యోతి ప్రక్కన చేరి.

"నేనేం చూడటల్లా! ఆ అబ్బాయే చూస్తున్నాడు నా వంక." కోపంతో ముఖం తిప్పేసుకుంది క్రిందికి. మరి తలెత్తితే ఒట్టు.

అక్కడ చేరిన వాళ్ళందరితో బాటు ఈ సారి గోపీకి నవ్వు రాబోయి గభాలున ఆగిపోయింది పాపం. ఇంత అందమైన పెళ్ళికూతురివనీ, కసిగా పెదవి కొరుక్కున్నాడు. చేతిలోని పూలబంతి జ్యోతి వైపుకి విసరకుండా అలాగే కూర్చున్నాడు.

"పెళ్ళికొడుకు ఎంత మొండి ఘటమో!" అన్నారందరూ, పోనీయండి తలో పాటా పాడేయండి అంది శాంతమ్మ. కొడుకుని మరేమీ అనే ధైర్యంలేక.

"ఒకరి తర్వాత ఒకరు పోటీ పడ్డట్లు పాడుతున్నారు. అర్ధగంట అయినా జ్యోతి ఇటూ అటూ కదలలేదు. అబ్బ ఇంత బిగపట్టుకుని యెలా కూర్చో గలిగిందబ్బా" అని గోపీకి జాలి ముంచు కొచ్చింది.

ఒకామె పెళ్ళి కూతుర్ని పరిహాసిస్తూ పాటమొదలెట్టేసరికి అందరూ నవ్వులతో గగ్గోలు చేస్తున్నారు. అయినా జ్యోతి తలెత్తలేదు. గోపీ పరీక్షగా చూశాడు. జ్యోతి నిద్రలో తూగుతోంది. అంత క్రితంవున్న జాలిపోయి కోపం ఛర్‌న లేచింది. మళ్ళి ఎంత అవమానం భరించాలో అని చివాలున లేచి బైటకి వెళ్ళిపోయాడు.

మరొకావిడ పెళ్ళికొడుకు మీద పాట మొదలెట్టింది.

"పెళ్ళి కూతురు నిద్రలో తూగుతోంది, పెళ్ళి కొడుక్కి కోపం వచ్చి లేచిపోయాడు, ఇంకనీపాట యెవరు వినా లమ్మా" అంటూ సాగదీసి అన్నది ఒకామె. పాపం పాడే ఆమె తెల్ల ముఖం వేసి పాట ఆపేసింది.

మరోసారి నవ్వులు తెరలు తెరలుగా

విన్పిస్తూంటే గోపీ గదిలోకి వచ్చి తలుపు ఢాంమ్మని వేసేసుకున్నాడు.

ఈ పెళ్ళి చేసి క్షణంక్షణం నన్నెందుకిలా అవమానాలు పాలు చేస్తున్నావు భగవంతుడా! ఈ పరీక్షికి నేనే దొరికానా నే భరించలేను.... నేభరించలేను అవమానాన్ని మింగేశక్తి లేక తలపట్టుకు అలాగే కూలబడ్డాడు గోపీకృష్ణ.

యెవరెవరో వచ్చి తలుపు తియ్యమని పిలుస్తున్నారు ఐనా తియ్యలేదు. అందరివంతూ అయి చివరికి మేనమావ వచ్చి తలుపు తెరిచే వరకు వదలలేదు. గోపీ ఇంక వదలేటట్లు లేదని ఘడియతీశాడు.

"ఎందుకురా అంత బాధ పడతావు! పెళ్ళి కూతురు చిన్నదనేగా ఇదేమంత పెద్ద విషయమంరా గోపీ. ఆడపిల్ల తోటకూరకాడలా యెంత సేపట్లో యెదుగుతుంది. క్షణాల్లో ఎదిగిపోతుందేయ్ నీ యెమ్మెస్సీ పూర్తి చేసి క్లాసు తెచ్చుకొని లెక్చరర్ వుద్యోగం కుదిరేసరికి జ్యోతి యెలా యెంతగా యెదిగిపోతుందోచూడు. అప్పుడు నువ్వు గుర్తు కూడా పట్టలేవు. "ఎవరీ అందాలబొమ్మ" అనాలి. నామాట గుర్తించుకో. అయినా నువ్వు పెళ్ళిచేసుకున్నావు. ఇప్పుడు ఆపిల్లని అసహ్యించుకుంటే యెలా? నువ్వు చేసేది తప్పురా. ఆ పిల్ల నీ ధర్మపత్ని. నీ అర్ధ శరీరం. ఆ పిల్ల గౌరవాగౌరవాలు నీవే ఈరోజు మంచీ, ఆమె అవమానం నీదె....ఒరే గోపీ ఈవిషయం నువ్వు బాగా గుర్తించుకోరా."

గోపీ కళ్ళల్లో నీళ్ల సుళ్ల తిరిగాయి.

"మామయ్యా వివాహం అంటే నేనెన్ని కలలు కన్నానో మీకు తెలియదు. ప్రేమించాలనీ పెళ్ళాడాలనీ ఇంకా యెవేవో...." గోపి గొంతు పూడుకుపోయింది.

# అన్ విజిబుల్ థింగ్స్

● "బాబూ! గుడ్డాడ్ని....ధర్మం చెయ్యండి బాబూ!"

"నువ్వు నిజంగా గుడ్డాడివని ఎలా నమ్మడం?"

"ఆ మేడ ప్రక్కన చింతచెట్టు కనిపిస్తుంది. చూశారా?"

"అవును. చూశాను. ఏం?"

"ఆ చెట్టు నాకు కనబడ్డం లేదు."

—కోనే నాగవెంకట అంజనేయులు, ఏలూరు.

ఇప్పుడు మాత్రం పోయిందేంవుంది. పెళ్ళాన్నే ప్రేమించేసెయ్యి. ఆ పిల్ల కాపరానికి రావటానికి బోలెడంత టైముంది. ఈ లోపల పీకలలన్నీ ఈపిల్లనే హీరోయిన్‌గా వూహించుకుని వ్యవహారం——

''హామయ్యో" చివ్వున లేచాడు.

"ఓరీ పిచ్చినన్నాసీ నేచెప్పేది కాస్త వింటావా! ఇష్టా వింటావా అంటా.''


గోపీ జవాబేం చెప్పకుండా కిటికీ దగ్గరికి వెళ్ళనిల్చున్నాడు. అందరికీ ఈరోజెంత ఆనందమైన రోజు. కానీ నాకు....నాకు. బాధతో మూలిగింది అతని హృదయం.

''గోపీ" మేనమామ దగ్గరగా వచ్చి భుజం మీద చెయ్యివేశాడు.

''గోపీ ఈ రోజుల్లో వయస్సు ముదిరిన పెళ్ళి కూతుళ్లు కన్పిస్తున్నారు కానీ మా చిన్నప్పుడు పెళ్ళిళ్ళంటే అచ్చంగా నీ పెళ్ళిలాగ వుండేవిరా. వధూవరులకి పదినుంచి ఇరవై సంవత్సరాలవరకు వ్యత్యాసం వుండేది. అలాంటి పెళ్ళి చేసుకున్న మేమందరం సంసారాలు చెయ్యలేదూ. పిల్లలని కనలేదూ. పోనీ నీమాటకే వస్తా! ప్రేమకి అర్ధం మాకు తెలియదా. మేం భార్యాభర్తలం ప్రేమించుకోలేదా. అసలు నన్నడిగితే 'ప్రేమ' అనే పదానికి అర్ధం మా తరానికి తెల్సినట్లు మీ ఇప్పటి తరానికి తెలియదురా. తెలియదంటే తెలియదు. ఇప్పటి ప్రేమలు టెరిలిన్, నైలాన్ సూట్లు చూసీ క్రాపులు చూసీ ఆడపిల్లలు ప్రేమించేశాంఅంటారు. ఇంక మగపిల్లలు బెల్‌బాటం డ్రెస్సులు చూసీ ఏమిటలి అవసరంలేని లుంగీలని చూసీ; అదీ కాకుండా మగా ఆడో తెలియకుండా హిప్పీలా జుట్టు విరబోసుకోటం చూసీ ప్రేమించేస్తున్నారు. 'దమ్మరొందం' అని పాడగలిగిన పిల్లలు కావాలి ఈ తరం కుర్రాళ్ళకి. రెండురోజులు ఇలాంటి యిద్దరిని ఓ యింట్లో పారేస్తే మాకు ప్రేమ వద్దు, పెళ్ళి వద్దు అంటూ పత్తా లేకుండా పారిపోతారు. వీళ్ళకి అన్నం తినటం బోర్ బట్టలు యెప్పుడూ ఒకేరకం ఫాషన్‌నివేసుకోవటం బోర్. తల్లీతండ్రీ బోర్. అన్నా చెల్లెలూ బోర్ చివరికి యెప్పుడూ మార్చటానికి వీల్లేని మొగుడు బోర్ . అసలు ఈ నాటి యువతీయువకుల మనస్తత్వాలు బోర్‌తో నిండిపోయాయి. ఎప్పుడూ వీళ్ళకి కొత్త కొత్త కొత్తదనం కావాలి. ఆ కొత్త దనం బాగున్నా లేకపోయినా వాళ్ళకక్కరలేదు."

మేనమామ యిలా మాట్లాడుతూంటే తన పరిస్థితి మర్చి అలా వింటూ నిలబడిపోయాడు గోపీకృష్ణ. ఆయన మళ్ళీ మొదలు పెట్టాడు.

''మా తరంలో పెళ్ళిముందు ప్రేమ తర్వాత. ఆ వివరాల జోలికి పోనులే! ఈసారెప్పుడన్నా తీరుబడిగా చెప్తాలే గానీ అసలు విషయం దగ్గరకి వస్తా. ఒరే గోపీ! ఓ రహస్యం చెప్పనా?




"ఆడపిల్లకి ఆలశ్యం పెళ్ళికంటే ఈ లాంటి బాల్య వివాహాలే నయంగా। ఎందుకంటే తన కాబోయే భర్త ఏ రాజకుమారుడో అవుతాడని కలలు కినటం వుండదు. యదార్థంగా ఆలోచిస్తూ భర్త మనస్సునీ అలవాట్లనీ అర్థం చేసుకుని భర్త చుట్టూనే ఆశలు అల్లుకుంటుంది. గనుక జీవితంలో పెద్దగా 'దగా' పడటం జరగదు. అందువల్ల మనస్పర్థలూ ఉండవు. పైగా ఈ లాంటి ఆడపిల్లలు భర్తని ఎంతగా ఆరాధిస్తారో నీవే అనుభవం మీద తెల్సుకుందువు గాని। ఇంక భార్యా భర్తలయితే 'లవ్' కి అవకాశం వుండదనుకుంటావేమో। అది తప్పు.... చిన్నప్పుడే పెళ్ళి అయితే సంవత్సరం లోపల అత్తారింటికి వెళ్ళాలా? పండగలకి, పబ్బాలకి వెళ్ళటం అవసరం పడుతుందా? అప్పుడు బావమరుదులు, వదినగార్లు, మరదళ్ళు కన్పించీ కన్పించకుండా భార్యామణీ తళుక్కమటూ యిలా మెరిసి అలా మాయమై మనస్సులు మెరిపిస్తుంది.... అప్పుడు ఆనందంతో గుండె ఆనంద నృత్యం చేస్తుంది. చెప్పవోయీ అల్లుడా! ఇదంతా 'లవ్' కాదా? దీంట్లో ఎంత మాధుర్యముందో అర్థం అవుతోంది అంట నీకు? ఇప్పుడు చెప్పు."

గోపీ మౌనంగా విన్నాడే కానీ జవాబు చెప్పలేదు.

"మూడు నిద్రలకి వాళ్ళ వూరు వెళ్ళ నంటూన్నావట. ఇది నీకు భావ్యం కాదురా! అంతగా యిష్టం లేకుంటే వాళ్ళతో వెళ్ళి ఒక్క రోజే వుండి వచ్చేసెయ్యి. అసలు పెళ్ళే వాళ్ళ వూళ్లో చేయవల్సిన రివాజు. సౌకర్యం తక్కువ అని యిక్కడ కానిచ్చా రనుకో! వాళ్ళకీ ఒక్కర్తే ఆడపిల్ల గదా! అచ్చటా ముచ్చటా వుండదూ?"

గోపీ ఎడంచేతి వేళ్ళని పరీక్షిస్తూ వింటూన్నాడు. ఉదయం మామగారు లగ్నం సమయంలో పెట్టిన ఆకుపచ్చ రాయి వుంగరం తన వ్రేలిని అంటి పెట్టుకుని వుంది. ఆ వుంగరాన్ని ఇటూ అటూ తిప్పుతూ పరీక్షిస్తూన్నాడు. ఆ రాయిలో తల వంచుకున్న పెళ్ళికూతురు జ్యోతి కన్పించింది.

ఏమిటిది....! మరోసారి చూశాడు. అక్కడ జ్యోతి ఎలా వుంటుంది? అంతా తన భ్రమ! ఇంత చిన్నపిల్ల అయినా నాకీ కలవర పాటేమిటి? తనని తను సంబాళించుకుని మేనమామకి గట్టిగా చెప్పే శాడు.

"నాకు వీల్లేదు. కాలేజీలు తెరిచేశారు. వెళ్ళిపోవాలి అంతే! మీరేం చెప్పదు. నేను వినను.... వినను.... వినను ..." అంతే! వెళ్ళిపోయాడు గోపీకృష్ణ తన చదువు కోసం.

యం. యస్. సి. లో జాయినై పోయాడు. పెళ్ళి జ్ఞాపకాలని మర్చిపోవ టానికి ప్రయత్నం చేస్తూ చదువులో మన స్సుని 'లగ్నం' చేస్తూన్నాడు. కానీ మధ్య మధ్య బట్టల పెట్టె అడుగున తన పెళ్ళి నాటి ఫొటో తీసి అప్పుడప్పుడూ చూడ కుండా వుండలేదు. ఆ ఫొటోలో కూడా జ్యోతి తల వంచేసుకునే వుంది. ఫొటో గ్రాఫర్ ఎన్నిసార్లు తల ఎత్తమని హెచ్చ రించినా సమయానికి సరీగా తల వంచే సింది. ముఖం కాస్త కూడా కన్పించటం లేదు. సన్నగా వున్న చేతులూ, వాటికి వదులుగా వున్న గాజులూ, చీరె కుచ్చెళ్ళ క్రింద పల్చటి పాదాలకి అంటి పెట్టుకున్న గజ్జెలపాంజేబులూ యివే కన్పిస్తాయి

ఒరిజినల్

● ఎంగే....ఎంగే....ఎంగే....

ఈ ఫొటో ఎవరన్నా చూస్తారనే భయంతో పెట్టె అడుగున దాచేశాడు. అసలు గోపీకి పెళ్ళి అయిపోయిందనే సంగతి స్నేహితు లెవ్వరికీ తెలియనే తెలియదు. ఆ ఫొటో కోపం వచ్చి మధ్యకి చించెయ్యాలని ఎన్నో సార్లు ప్రయత్నించి చించలేక మళ్ళీ దాచేసుకున్నాడు గోపీ. ఇలా దాదాపు సంవత్సరం పూర్తి కావస్తోంది.

• • •

సంవత్సరం లోపల తప్పక రావాలని మామగారి దగ్గర నుంచి ప్రాధేయపూర్వక మైన వుత్తరం వచ్చింది. ఇంక తండ్రి కూడా మరో వుత్తరం రాశాడు.

"వాళ్ళ మనస్సులని నువ్వు చాలా గాయపరుస్తూన్నావు. ఈసారైనా అత్తగా రింటికి తప్పకుండా వెళ్ళి రెండు రోజు లైనా వుండిరా! ఇలా వెళ్ళటం మన ఆచారం. నా మాట మన్నిస్తావనే ఆశిస్తూ న్నాను. నువ్వు వంటరిగా వెళ్ళటానికిష్టం లేకపోతే పిన్నికూతురు సునందని తీసుకు వెళుదువు గాని యింటికి రా!" యిది తండ్రి ఆజ్ఞ.

కట్టుకున్న తర్వాత తప్పేదేం వుంది? అవి విసుగ్గానే బయలుదేరి మామగారికి వస్తూన్నట్లు టెలిగ్రాం యిచ్చాడు.

మామగారు చాటంత ముఖంతో స్టేషను లోనే స్వాగతం చెప్పాడు అత్తవారింటికి వస్తూన్నాననే ఆనందం కంటే రైలు ప్రయాణంలోని ప్రకృతి శోభ గోపీని ముగ్ధుడిని చేస్తోంది. దట్టమైన అరణ్యం! ఏవో తెలియని రకరకాల చెట్లూ-తీగలూ, పువ్వులూ, వాటి వాసనలూ, అదో వింత అనుభూతి కల్గిస్తోంది. స్టేషను నుంచి రెండెడ్ల బండిలో ప్రయాణం. ఇల్లు ఓ మైలు దూరం కూడా లేకపోయినా కొత్త అల్లుడిని నడిపించి ఎలా తీసుకు వెళతాడు ప్రసాదరావు... బండిలో కూర్చునే బాట కిరువైపులా వున్న చెట్లని కుతూహలంగా చూస్తూన్నాడు.... ఆ చెట్ల గుబురులలో అక్కడక్కడా ఓ నాలుగు గుడిసెలు కన్పి స్తూన్నాయి. వాటికి కాస్త దూరంగా ఓ చిన్న పల్లెటూరూ, ఓ నాలుగు రైల్వే క్వార్టర్సూ, కొన్ని కూలికి వెళ్ళే పేద ప్రజలు చుట్టూ గుడిసెలూ వున్నాయి.... పట్నవాసానికి దూరంగా ప్రకృతి తల్లి వడిలో వున్నట్లు ఎంత బాగుందిక్కడ, అనిపిస్తోంది గోపీకి. (సశేషం)

డబ్బింగ్

● అంతే.... అంతే.... అంతే....




(గత సంచిక తరువాయి)

అబ్బబ్బ వుండమ్మా! పెళ్ళి కూతురికి పూసలదండ గుచ్చుతున్నాను. ఇప్ప టికే చాలా ఆలశ్యం అయిపోయింది ఇంకా చాలా పని మిగిలిపోయింది." విసుగ్గా అంది జ్యోతి.

"అబ్బబ్బ! ఇప్పుడు కూడా బొమ్మల పెళ్ళిళ్ళేటే నీ పిచ్చిపాడుగానూ. ఈ రెండు రోజులూ ఆ ఆటలు కట్టి పెట్టు."



"అదెలాగమ్మా? పెళ్ళి యేర్పాట్లన్నీ పూర్తి అయిపోయాయని మగపెళ్ళివాళ్ళు కబురు పెట్టారు. నేనిక్కడ ఒక్కదాన్ని. కాస్త సాయం చెయ్యమ్మా అంటే 'ఓ చెంప అల్లుడొస్తూంటే అసలే పని తెమ లక వస్తూంటే నీవో దానివి' అంటూ విసుక్కుంటివి"

జ్యోతి బొమ్మల పెళ్ళిళ్ల చేయిస్తోనే వుందా? హాయ్ భగవాన్....ఆ గొంతు జ్యోతిదే....'నే వచ్చానని కాస్త కూడా సంతోషం లేదా ఆ పిల్లకి. నా కంటే బొమ్మల పెళ్ళే ముఖ్యమా....ఈ పిల్ల బహుశా యెప్పుడూ బొమ్మల్లో ఓ బొమ్మ లాగానే వుంటుందా? ఇంతసేపు అయా నేను వస్తే ఒక్కసారైనా కన్పించలేదు. ఆ....చూసేదేంటిలే....నాన్నగారి మాట

తీసేయలేక రావటమేగాని ఈ జ్యోతికోసం నేరాలేదు.' నిట్టూర్చాడు గోపి.

''ఈ టిఫిను తినుబాబూ. మీ మామ గారెక్కడికో వెళ్ళినట్లున్నారు.'' అత్త గారు టిఫిను ప్లేటు అందిచ్చి వెళ్ళింది లోపలికి. బైటనించి నలుగురు ఆడపిల్లలు దాదాపు జ్యోతి వయస్సు వాళ్ళే పరుగుతో వచ్చి గోపిని చూడగానే కాస్త వెనక్కి పరుగెత్తారు. అలా వెళ్ళినవాళ్ళు పూర్తిగా వెళ్ళకుండా సన్నజాజి పొద మాటున దాగి ఒకరితో ఒకరు చెప్పుకుంటూవ్నారు.

''జ్యోతి మొగుడు బాగానే వున్నాడు కదూ!''

''అమ్మో చాలా పొడుగ్గా వున్నాడు కదూ.''

''జ్యోతి మొగుడు నల్లగా వుంటాడని చెప్పింది. పచ్చి అబద్ధం కదుటే. తెల్లగా పొడుగ్గా అందంగానే వున్నాడు కదూ. అచ్చంగా నాగేశ్వరరావులా వున్నాడు.''

''కోపం కూడా యెక్కువే అందిగానీ ఈ ముఖం చూస్తే అలా కన్పించటం లేదే?''

''ఇంతకీ జ్యోతిని తీసికెళ్ళేందుకు రాలేదు కదా! జ్యోతి వెళ్ళిపోతే అస్సలిక్కడ యేం తోచనే తోచదు. వట్టి అరణ్యం కాదుటే.''

అత్తగారు కాఫీ కప్పు తెచ్చేసింది. అల్లుడు ఫలహారమే తిన లేదింకా. సన్నజాజి పొదచాటున దాగిన పిల్లలు పారిపోయారు.

* * *

తెల్లవారి ప్రసాదరావు డ్యూటీకి వెళ్ళాడు. అత్తగారు కొన్ని తెలుగూ ఇంగ్లీషూ పత్రికలు తెచ్చి అల్లుడికిచ్చి వంటపనిలోకి వెళ్ళింది."

రాత్రి భోజనం చేసేటప్పుడు తండ్రి ప్రక్కన కూర్చుంది కానీ ముఖం సరిగ్గా కన్పించనేలేదు. అసలు ఆ పిల్లని పరీక్షగా చూడాలనే కోర్కె తనకి లేమాలేదు. పత్రికలు ఓ అర్ధగంట చదివి విసుగెత్తి కళ్ళు మూసుకు పడుకున్నాడు. ట్రాన్సిష్టర్ ఆన్ చేశాడు.

"మనసున మనసై బ్రతుకున బ్రతుకై తోడొకరుండిన అదే భాగ్యమూ!" ఘంటసాల పాట విన్పిస్తోంది. ఈ పాట అంటే తగని ఇష్టం గోపికి. ఎన్నిసార్లు విన్నా తనివితీరదు. ఆ పాటలోని అర్థం అతని గుండెని కదిలించేస్తోంది. ఆ పాట అయి ఎల్లారీశ్వరి గొంతువిని టక్కున ఆపు చేశాడు. మళ్ళీ ఇల్లాంతా నిశ్శబ్దం. జ్యోతి ఎక్కడుందో యేం చేస్తోందో కూడా తెలియదు. అత్తగారు వంట ఇంట్లో చేస్తూన్న తీపి పిండివంటల తాలూకు ఘుమాయింపు వాకిలి వరకూ వస్తోంది

నేనంటే అత్త మామలకంత అభిమానం యెందుకు? ప్రతి అత్త మామలూ అల్లుడిని ఇంత గౌరవంగా అభిమానిస్తారా

లేక తన పదేళ్ళ బొమ్మలాంటి కూతుర్ని చేసుకున్న నా చవట తనానికి జాలి పడటమా ఇది. గోపీకి పెళ్ళి గుర్తు కొచ్చి పుద్రేకం వచ్చేసింది.

ప్రపంచంలో నాకు జరిగినంత అన్యాయం మరెవ్వరికీ జరిగి వుండదు అనుకుని నిట్టూర్చాడు. యెక్కడనుంచో నలుగురైదుగురు ఆడ పిల్లల గొంతులు 'పెళ్ళి వారమండీ! మగ పెళ్ళి వారమండీ! శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. గోపీ కుతూహలంగా ఆ పాట వినవచ్చిన వైపు వెళ్ళి కిటికీలోనించి బైటకి చూశాడు.

జాకెట్టు కణుమంచు నీలం పట్టు పరికిణీ దానిమీద పెద్ద పెద్ద పువ్వుల వోణీ తల్లో ఓ కిలో చామంతి పువ్వులు పెట్టుకుంది. ముఖాన పెళ్ళి వారు పెట్టిన కుంకుమ నుదరంతా అయింది. మరీ చిక్కిపున్న జ్యోతి ముఖం చూస్తే గుర్తు కొచ్చింది. రెండు మూడు నెలల క్రితం మామ గారు జ్యోతికి జ్వరం వస్తోందనీ ఓ సారి వచ్చి చూసి వెళ్ళమనీ రెండు మూడు వుత్తరాలు రాశాడు. కానీ వాటికి తను జవాబు కూడా రాసిన గుర్తులేదు. పాపం వీళ్ళంతా యేమనుకున్నారో! యేమను

---

మూడు ముళ్లు - వైవాహిక జీవితానికి పవిత్ర సూచన!
వయస్సులో తేడావున్నా, అయిష్టతకు దారితీసినా వారిరువురూ భార్యా భర్తలే!!

---

అక్కడ బొమ్మలపెళ్ళి మహా ఆర్భాటంగా జరుగుతోంది. జ్యోతి పెళ్ళికూతురు బొమ్మనెత్తుకుని పెళ్ళి వారమండీ ఆడ పెళ్ళి వారమండీ "అంటూ పాడుతోంది. అడవిలోని రకరకాల పువ్వులూ ఆకులతో కల్యాణ మంటపం తయారు చేశారు. పసుపూ కుంకుమా అక్షింతలూ. నిజంగా జరిగే పెళ్ళి యేర్పాట్లకేమీ తీసిపోవటం లేదీ బొమ్మల పెళ్ళి.

జ్యోతి పెళ్ళినాటికంటే మరీ సన్నగా అయింది. పుల్లల్లాంటి చేతులూ లూజు

కున్నా పోయింది లేదులే. ఈ పిల్లకింత కంటే ఏం చెయ్యక్కరలేదు.

తనని తనే సమర్థించుకున్నాడు.

బొమ్మలపెళ్ళి పూర్తి అయింది. పిల్లలంతా చాలా అలసి పోయారు. పెళ్ళి మేళం (బూరాలు) వూదుతున్న కుర్రాళ్ళు జ్యోతీ ఆకలి అంటూ గొడవ పెటారు. పెళ్ళి కొడుకు తల్లి కూడా 'ఇంక ఆట చాలించేద్దాం ఫలహారం పళ్ళెం పట్టుకురా జ్యోతీ' అంది కాళ్ళు చాచుకుని కూర్చుని.

"అయ్యో! ఫలహారం పళ్లెం ఆగదిలో

పెట్టానే ఇప్పుడెలా." జ్యోతి రెండడుగులు వేసి ఆగిపోయింది.

"ఏ గదిలో?"

"అదే....ముందు గదిలో...."

ఔను అన్నట్లు తల యెగరేసింది జ్యోతి.

"అయితే నువ్వే వెళ్ళి తీసుకురా. ఒరే సీను జయా నీలూ ఆకులు పెట్టుకుని కూర్చోండర్రా."

"అమ్మో నేనా! నాకు భయం బాబూ" జ్యోతి గుండె పట్టుకుంది.

"ఆబ్బ మరేం ఫర్వాలేదులేవే. నేనిందాక చూశాను. అతను నిద్రపోతూన్నాడు మెల్లగా వెళ్ళి పట్టుకురా.... అయినా నీ మొగుడు వున్న గదిలోకి ఇంకెవ్వరెడతారు?"

"నా మొగుడికి కోపం యెక్కువే శాంతా. అందుకే భయం నాకు."

జ్యోతి ఇలా అనేసరికి కాస్త పెద్దగా వున్న పిల్లలు ఫక్కున నవ్వారు.

వాళ్ళనే చూస్తూన్న గోపీకి నవ్వు వచ్చింది.

"ఎలాగూ నిద్ర పోతున్నాడుగా మెల్లగా మంచం క్రిందనించి దూరి అవతలకి వెళ్ళి అల్మారు యెక్కి త్వరగా తీసుకురా."


జ్యోతి ఇష్టంలేకున్నా తప్పనిసరిగా ముఖం నల్లగా పెట్టుకుని మెల్లిగా గదిలోకి వస్తూంటే గోపీ గమ్మునవచ్చి మంచం మీద పడుకుని కళ్ళు మూసుకున్నాడు. జ్యోతి పరికిణీ పైకి పట్టుకుని మెల్లిగా అడుగులో అడుగు వేస్తూన్నా కాలి గజ్జల పాంజేబులు గల్ గల్ మని చిరుశబ్దం చేస్తూనే వున్నాయి. ఆ శబ్దంలయ బద్ధంగా యెంతో హాయిగా వినిపిస్తోంది గోపీ చెవులకి. నెచ్చెలులు ఇచ్చిన సలహా పాటించి మంచం క్రింద దూరింది. గోపీకి గిలిగింతలు పెట్టినట్లయింది. కాస్త కళ్లు తెరిచి చూశాడు, పిలకజడకి ఆరెంజ్ కలర్ రిబ్బన్ కుచ్చు అందంగా వ్రేలాడుతోంది.

జ్యోతి వూపిరి బిగపట్టి మంచం క్రింద

క్రెడిట్

- పాఠకురాలు: వంటలూ వార్పులమీద మీ రచన అద్భుతంగావుంది.

రచయిత్రి: ఈ క్రెడెట్ అంతా మా వారిదే. ఆయనే నాకు వంటలో రోజూ గురుత్వం వహిస్తూంటారు.




నించి అవతల ప్రక్కకి వెళ్ళి గోపీ నిద్ర పోతున్నాడా లేదా అని ఓసారి పరీక్షగా చూసి అల్మారాపైకి యెక్కి పలహారం అందుకుని క్రిందికి దిగి మరోసారి గోపీ వైపు చూసింది. గోపీ తల క్రింద రెండు చేతులూ పెట్టుకుని తననే చూస్తున్నాడని గ్రహించేసరికి చేతులు వణికి పళ్ళెం క్రింద పడేందుకు సిద్ధమైంది.

భయంగా అలా చూస్తూ నిల్చిపోయింది.

''దొంగ దొరికింది'' అంటూ లేచి పట్టుకోబోయాడు. జ్యోతి ఛంగ్న ముందుకు దూకేసింది కానీ పిలక జడకున్న రెండు మీటర్ల రిబ్బన్ మాత్రం అతని చేతిలో చిక్కుకుంది. ఆ జడపటుకుని దగ్గరికి లాక్కున్నాడు.

జ్యోతి ముఖం యెర్రబడి పోయింది. ఒకరి ముఖంలోకి ఒకరు క్షణం అలా చూస్తూ వుండిపోయారు. కిటికీ ప్రక్కన జేరిన కోతి మూకలాంటి పిల్లలు "ఇహిహిహీ...." అనటంతో ఇద్దరూ ఒకేసారి తల తిప్పి చూశారు. గోపీ ముఖం నల్లబడిపోయింది. జ్యోతి జడ గుంజుకుని పారిపోయింది కానీ రిబ్బన్ కుచ్చు గోపీ చేతిలో చిక్కుకు పోయింది.

* * *

సాయంకాలం అయిదు గంటలయింది లోపల జ్యోతిని తల్లి గద్దిస్తోంది.

"ప్రొద్దున జడకి పెట్టిన కొత్త రిబ్బన్ యేమైపోయిందే. నల్లరాయిలా మాట్లాడవేం. అతను రాకరాక వచ్చాడు ఈ రెండు రోజులూ బొమ్మల పెళ్ళిళ్ళు కట్టి

పెట్టమన్నాను. ఎప్పుడు చూసినా ఈ కోతి మూక నేసుకుని తోటలూ దొడ్లూపువ్వులూ కాయలూ తిరుగుతా వెప్పుడూ. అతను చూస్తే యేమను కుంటాడు?

నీకు చదువు రాదనే బోలెడంత బాధ పడిపోతున్నాడు.

మాష్టర్ని పెట్టి చదువుకోవే తల్లీ అంటే ఒక్క రోజన్నా పాఠం అప్పగించావా. ఆయన్ని చూడగానే కడుపునొప్పి తల నొప్పి యెన్ని రోగాలో అన్నీ రోగాలే. ఆయన అటువెళ్ళగానే ఇటుగెంతేస్తావు. యెన్ని బొమ్మల పెళ్ళిళ్ళు చేయించమన్నా విసుగూ విరామం లేదు. ఇంతకీ రిబ్బన్ యేదీ అంట.''

గోపీ చదివే నవల ప్రక్కన పెట్టి జ్యోతి యేం జవాబిస్తుందో అని చెవులు రిక్కించాడు. ''మాట్లాడవేం.''

''పోయిందమ్మ.''

''ఎక్కడ? ఎక్కడని అడుగు తున్నాను.''

''తెలియదు.''

''నీ కెందుకు తెలుస్తుందీ'' ఆవిడ నెత్తిన మొట్టి లేచి పోయినట్లుంది.

''ఇదిగో ఈ కాఫీ అతనికిచ్చిరా. మాట మాటికీ నే వెళ్ళా అంటే అసహ్యంగా వుంటుంది.''

జ్యోతి యెంత నిరాకరించినా వదల్లేదు తల్లి. జ్యోతి ట్రే పట్టుకుని మెల్లగా వచ్చింది గదిలోకి తలవంచుకునే టీపాయ్ మీద పెట్టేస్తూన్నా గోపీ గమనించనట్లు పుస్తకంలో తలదూర్చి గోడవైపు తిరిగి పడుకున్నాడు జ్యోతి వెళ్ళిపోతోంది అరె అనుకుని ఇటు తిరిగి ''జ్యోతీ'' అన్నాడు. తన గొంతు తనకే యెంతో మృదువుగా విన్పించి విస్తుపోయాడు. జ్యోతీ అనిపేరు పెట్టి అసలా పిల్లతో మాట్లాడటం ఇదే మొదలు.

అప్పటికే దర్వాజా దగ్గరకి వెళ్ళిన జ్యోతి అలాగే ఆగిపోయింది. వెనక్కి వస్తే ప్రొద్దున తన చేతికి చిక్కిన రిబ్బన్ ఇచ్చేయాలని షర్టు జేబులోనే పెట్టుకుని సమయం కోసం చూస్తూన్నాడు. రెండు

చెక్ బుక్

● గర్వి

(బ్యాంక్ లో డబ్బువున్నా లేకపోయినా మానవుని విలువని పెంచి, అప్పులవాళ్ళకు తాత్కాలికంగా కళ్ళనీళ్ళు తుడిచే డిపాజిటర్ స్నేహి తుడు)

నిమిషాలు అలాగే నిల్చుని గోపీ మరేం మాట్లాడకపోయేసరికి మెల్లగా వెళ్ళిపోయింది.

ఎంత నిర్లక్ష్యం? ఇంత చిన్న పిల్లకి ఎంత పొగరు? గోపీ వళ్లు భగ్‌మంది. వెధవ కాఫీ తాగనే లేదు.

కాస్సేపటికి నౌకరు కుర్రాడొచ్చి చల్లారిన కాఫీ కప్పు తీసుకు వెళ్ళిపోయాడు. అత్తగారు జ్యోతిని యేదో మందలిస్తోంది గొంతు తగ్గించి. అవిడే తెచ్చి ఇచ్చింది కాఫీ. త్రాగక తప్పలేదు.

సాయంకాలం చల్లగాలికి అలా షికారుగా వెళ్ళాడు. ఆ ఇంటికి ఓ ఫర్లాంగు దూరంలో పెద్ద చెరువు. దానిలో రకరకాల కలవపూవులూ యెంతో హాయిగా వుంది. చెరువు మెట్లమీద కూర్చుని అస్తమిస్తున్న సూర్య బింబాన్ని తదేకంగా చూస్తూ ఆలోచిస్తున్నాడు.

జ్యోతి ఈ అడవిలో పెరగటంవల్లనేమో మనస్సు యెదగలేది. అయినా పన్నెండేళ్ళు కూడా లేని పిల్ల మనస్సు ఇంకెలా వుంటుంది ఏది ఏమైనా పెంకెతనం మాత్రం చాలానే వుంది. ఈ జ్యోతిని గురించి ఆలోచించడం అనవసరం. రేపే వెళ్ళిపోయి మామయ్యకి వుత్తరం రాస్తాను. నీవు నాకు కట్టినపిల్ల "అందాల బొమ్మ" అన్నావుగా వెళ్ళి ఓసారి చూసిరా, కడుపు నిండిపోతుంది. జుట్టంతా కూడా మాడిపోయి పిచ్చికలు పీకేసినట్లుంది ఛీ ఛీ....ఈ పిల్లని జాలి తలచ కూడదు. అంతే....దృఢ నిశ్చయంతో ఇంటికి మరునటిరోజే ప్రయాణమైనాడు.

మామగారు ఖరీదైన సూటు బట్టలతో బాటు జరీ అంచు పంచలిచ్చి పెట్టుకునే వరకూ వూరుకోలేదు. బండిలో యెక్కి స్టేషనుకి వచ్చేస్తూకూడా వెనక్కి చూస్తూనే వున్నాడు. జ్యోతి కన్పిస్తుందేమో అని. ఎవరెవరో ఆడపిల్లలు తొంగి తొంగి తననే చూస్తున్నారు. కానీ వాళ్ళలో జ్యోతిలేదు ఆ పిల్లకి బాధలేనప్పుడు తనింతగా యెందుకు ఆలోచించాలి?

అత్తగారి ఇల్లు కనుమరుగవుతూండగా పెరటిగోడ ప్రహరీ మీద ఓ ఆడపిల్ల తల కన్పించి జ్యోతేనా అని పరీక్షగా చూస్తూండగానే బండీ మలుపు తిరిగి

పాస్‌బుక్

● నిగర్వి

(డిపాజిటర్ విరివిగా దొంగ చెక్కులు అప్పులవాళ్ళకు ప్రసాదించిన మరుక్షణం "హల్లో మిస్టర్ (మిస్) డిపాజిటర్ నన్ను ఒక్కసారి చూడు అని బలపంతాన బేలన్స్ చూపి డిపాజిటర్ తాత్కాలిక ఆనందాన్ని అరికట్టే డిపాజిటర్ అంత రంగిక మిత్రుడు.)

పేషను వైపు నడిచింది. గోపీ దీర్ఘంగా నిట్టూర్చి తల తిప్పేసుకున్నాడు అంతే. అలా వెళ్ళిపోయిన వాడు మరి మూడు సంవత్సరాలు అత్తవారింటి ఛాయలకి రాలేదు. జ్యోతిని చూడలేదు.

పండగలకి రమ్మని మామగారి దగ్గర నుంచి యెన్నోసార్లు వుత్తరాలు వచ్చినా తీరుబడి లేదని ఓ కవరు రాసేసేవాడు. తల్లిమాత్రం అప్పుడప్పుడూ కోడల్ని పండక్కి తీసుకు వచ్చాం. నోములు నోపిస్తున్నాం నువ్వూ తప్పక రావాలి అని యెన్నోసార్లు రాసింది. తను వెళ్ళలేదు. తండ్రి రమ్మని రాసినా వెళ్ళలేదు. ఇక టెలిగ్రాం వచ్చేసరికి భయపడి ఇంటికి వచ్చేశాడు. ఇంటినిండా వున్న బంధువులని చూసివిస్తుపోయి కారణం యేమిటని తల్లినడిగి ఆవిడ చెప్పింది అర్థం కాక తర్వాత రామన్న చెప్పినదాన్ని గ్రహించి చరచరా లేచి తల్లి దగ్గిరకెళ్ళి కారాలూ మిరియాలూ నూరుతూ.

''నే నిలాంటి వాటిని వప్పుకోను వీల్లేదు. మీరు చేసే యే పనీ జరగదు'' అన్నాడు గొంతు చించుకుని.

''అలా అంటే యెలారా! రజస్వలైన పిల్ల నెన్నాళ్ళు పుట్టింట్లో వుంచుతాం. మరి రజస్వలైన నక్షత్రం మంచిదికాదు శాంతి కావాలట పీటల మీద కూర్చోకుంటే యెలా!'' తల్లి నచ్చ చెప్పబోయింది.

''వెధవ అర్థంలేని ఆచారాలు. నే వచ్చినా పీటల మీద కూర్చోను. అయినా ఆ పిల్ల రజస్వలైతే నేనెందుకు శాంతి చేసుకోవాలి? పీటల ముందు కూర్చోవాలి?''

''ఒరే గోపీ నీ పెళ్లాం ప్రక్కన నువ్వు కూర్చోబోతే నే కూర్చోనా.''

మేనమామ మోటు హాస్యానికి వళ్ళు మండిపోయింది గోపీకి.

''మామయ్యా నాకిప్పుడు చాలా కోపంగా వుంది అనవసరంగా మాట్లాడితే జవాబు ఘాటుగా చెప్పవల్సి వస్తుంది. మీ రెవ్వరూ మాట్లాడద్దు నాకిప్పుడిలాంటి అవుసరాలు యేంలేవు నాఇబ్బంది హోటల్ తిండిపడకపోవటమే అమ్మమ్మని నాతో పంపేయండి. వండి పెడుతుంది మరింకేం అవుసరం లేదు. చెప్తున్నాను'' ఖచ్చితంగా చెప్పేశాడు.

''అయ్యో అయ్యో! వాళ్ళని రేపు రాత్రికి బయలుదేరి రమ్మని వుత్తరం కూడా రాశాం. ఇక్కడ యేర్పాట్లన్నీ చేసుకున్నాం. ఇప్పుడు నువ్విలా అంటే యెలాగురా. అయినా కోడలు పుట్టింట్లో ఒక్కక్షణం వుంటానికి వీల్లేదు. ఇప్పటికే ఆలశ్యం అయింది. కార్యం కాకుండా పిల్లనెలా పంపుతారు. మేమేం ముఖం పెట్టుకుని వాళ్ళకి చెప్పం. తల్లి గొడవ పెట్టింది.

'నోరుమూసుకుని నే చెప్పినట్లు

చెయ్యి. ఇంకా నాలుగురోజులు శలవు పెట్టు. వెళ్ళేప్పుడు కోడల్ని వెంట తీసుకెళ్లు. మరోమాట పీల్లేదు.''

తండ్రి గద్దించాడు.

''నాకా పిల్ల అక్కరలేదు. కావాలంటే మీ దగ్గరే వుంచుకోండి.''

కామేశ్వర్రావు ఆవేశం యెక్కువై పోయింది. తల్లి శాంతమ్మ కొడుకుని సర్ది లేక భర్తకి చెప్పలేక చుట్టాలంతా వింటున్నారని భయపడి 'ఒరే తమ్ముడూ వుపాయంగా మమ్మల్ని గట్టెక్కించరా' బ్రతిమిలాడింది.

''ఒరే గోపీ సరే నీ మాటే వింటాం. ఆ పిల్లని నువ్వు వెంట తీసుకు వెళ్ళద్దు. కానీ నువ్వెళ్ళి ఆ పిల్లని తీసుకొచ్చి ఇక్కడ దించేయి. అమ్మమ్మని తీసుకు వెళ్ళి నువ్వు కాపురంపెట్టి అన్నం వండించుకో నీ మాటేవింటాం. అయితే కార్యం లేకుండాపిల్లని పంపండని మేం అడగలేం. నీకి ఆచారాలు ఇష్టంలేదని మీ మామగారికి చెప్పి వాళ్ళనిద్దరినీ రానవసరం లేదని జ్యోతిని తీసుకొచ్చేసెయ్యి. నీ కిష్టంలేకుండా పెళ్ళి చేసినందుకు ఆ కోడల్ని నీతల్లిదండ్రులే వుంచుకుంటారు

ఈ ఒప్పదం నువ్వు వింటేనే నీ మాట మేం వింటాం.''

''సరే.... నేనే వెళ్ళి తీసుకొచ్చి ఇక్కడ పారేసి వెళ్ళిపోతాను. నాకేం భయం లేదు.'' విసురుగా వెళ్ళిపోయాడు.

* * *

వుత్తరం రాయకుండా రైలు దిగిన అల్లుడికి స్వాగతం యెవరు చెప్తారు? పాపం ప్రసాదరావు తలవంచుకుని తన రూములో కూర్చుని యేదో రాసుకుంటున్నాడు. గోపీకృష్ణ స్టేషను గేటుదాటి బైటకి వచ్చేశాడు అప్పటికి సాయంత్రం అయిదుగంటలు దాటివుంటుంది. దాహంతో




నో రెండి పోతోంది. ఓ వంద గజాలు నడిచే సరికి తను అంత క్రితం షికారుగా వచ్చి కూర్చున్న చెరువు కన్పించి గబగబా కట్టదగ్గర కొచ్చి ఒక్కొక్క మెట్టూ దిగుతూ నీళ్ళ వైపు చూశాడు. అది వరకు లానే నీళ్ళ నిండుగా కలువ పువ్వులు అందంగా వున్నాయి. చల్లటిగాలి అల్లుడవి రాటోలు స్వాగతం చెప్పి రివ్వున వెళ్ళి పోయింది. ఆ పరిసరాలని చూస్తూ పర వశుడై దాదాపు ఆఖరు మెట్టువరకూ వచ్చి హఠాత్తుగా చూశాడు. నీళ్ళల్లో రెండు కాళ్ళూ పెట్టుకుని రెండు చేతులూ గడ్డం క్రింద పెట్టుకుని ఓ పదహారేళ్ళ అమ్మాయి దీర్ఘంగా ఆలోచిస్తూ తను నీళ్ళకోసం తెచ్చు కున్న బిందె నీళ్ళ ల్లో ద తేలుతూ చెరువులో చాలా లోపలికి వెళ్ళిపోవటం కూడా గమ నించకుండా అందాల బొమ్మ ఆలోచనల్లో తేలిపోతోంది.


వూదా రంగు అఫ్ వాయిల్ చీరె అదే రంగు జాకెట్టు వేసుకుని తలలో దీశంబరు పువ్వులు పెద్దమాలగా పెట్టుకుని వూదా రంగు గాజులు చేతినిండుగా వేసుకుంది. తెల్లటి అందమైన శరీర రంగుకి వూదా గాజులు భలే అందాన్నిస్తున్నాయి. బెత్తెడు వెడల్పున నారెకు జడ క్రిందకి జారివుంది. చెవులకి మాత్రం ఎర్ర రాళ్ళ జూంకీలు నన్నగా వూగుతున్నాయి. నీటి మీదనించి వచ్చే పిల్లగాలులు ఆ అమ్మాయి ముంగురు లని చెదరగొట్టి పోతున్నా ఆ పిల్ల బాహ్య ప్రపంచంలోకి వూడి పడలేదు. బిందెని చూసుకోలేదు.

''అబ్బ! ఏం అందం! ఎవరీ అందాల బొమ్మ." అనుకుంటూ మెల్లిగా నీళ్ళలో దోసిలి కడిగి ఆ పిల్లవైపు మరోసారి చూశాడు. అప్పటివరకూ బొమ్మలా కూర్చున్న ఆ పిల్లలో కదలికకల్గి వులికి పడి నీళ్ళుతాగే యువకుడివైపు చూసి వెంటనే లేచి నిలబడింది

ఎవరీ కొత్త వ్యక్తి అనుకొని ముఖం తిప్పుకోబోయి మరోసారి తల యెడం ప్రక్కకి వంచి పరీక్షగా చూపింది. ఈ కళ్ళు యెక్కడో చూసినట్లున్నాయి అని

ఫర్‌గాట్

- ఒకతను ఎడమచేయి పైకెత్తి వడివడిగా నడుస్తున్నాడు. కొంత దూరంలో మరొకతను కుడిచేయి అంతే ఎత్తు పైకెత్తి నడుస్తున్నాడు. ఇదంతా గమనించిన ఒక లోభికి అర్థం కాక వారిద్దరి మధ్య రెండు చేతులు పైకెత్తి నడవసాగాడు
''ఇంకా ఎంత దూరం వెళ్ళాలి. ఇంతకీ మనకువచ్చే లాభమేమిటీ!', విసుగెత్తి అడిగాడు లోభి.
''ఇదేమిటీ నిచ్చెన తీసుకురావటం మరచిపోయాం!" అంటూ నే వెను తిరిగాడు మొదటివ్యక్తి.




గోపీ మరీ పరీక్షగా చూశాడు. ఆ అమ్మా యికి కళ్ళల్లో భయం. పెదవుల్లో వణుకు. తల కుడి ప్రక్కకి వాల్చి మరోసారి చూపించి. గుర్తించేసింది. సన్నగా వణికి నవ్వింది. అంతలోనే తెల్లబోయినా వెంటనే తన వెడల్పాటి కళ్ళుమరీ వెళల్పు చేసి గోపీని కిందనుంచి పైకి మరోసారి చూసి ఇంక పరుగుతీసింది.

గోపీలో సంతోషం ఆశ్చర్యం. సందే హం ముప్పిరిగొనగా ఈ అమ్మాయి.... ఈ అందాలబొమ్మ ....ఈ జ్యోతినా భార్య. .జ్యోతి. మై వైఫ్..నాఅర్ధాంగి.... జ్యోతి నిజంగానే ఇంత అందంగా తయా రవటమా....నా భార్య. ఆ పుల్లలాంటి కాళ్లూ చేతులూ పీచుజుట్టూ జ్యోతి. యీ జ్యోతే.

జోంతి

అల్లుడు నిశ్శబ్దంగా రైలుదిగి ఇంటి కెళ్ళాడనే వార్త ఎలా చేరిందో ప్రసాద రావు రొప్పుతో వచ్చేశాడు: అత్తగారు నోరు తెరిచేసింది. తమరే జ్యోతిని తీసు కుని ఈ రాత్రికే ప్రయాణమవల్సి వుంటే హఠాత్తుగా అల్లుడిలా వూడి పడేసరికి ఆవి డకి మతిపోయింది.

కాఫీ స్నానం. భోజనం అయిపోయిం తర్వాత ప్రసాదరావు విషయం మెల్లగా కదిలించాడు.

"నాన్నగారూ. అమ్మా అర్థంలేని బాధ స్తూలు పోతూన్నారు. చూడండి నా కిలాం టివి ఇష్టంలేదు. నాకు ఎక్కువ శలవు లేదు. రేపే జ్యోతిని తీసుకు వెళ్ళిపోవ టానికే వచ్చాను" క్లుప్తంగా చెప్పేశాడు గోపీ.

అల్లుడు మొదట జ్యోతి అంటే విముఖుడుగా వున్నాడు. పిల్లకాపురం యేమైపోతుందో అనుకున్న అత్తమామలు స్వయంగా తీసుకుపెళతా నన్నందుకు సంతోషపడినా కార్యం కాకుండా పిల్లని అల్లుడి వెంట పంపటానికి బోలెడంత బాధపడిపోయారు. 'పిల్లేదు పంపం' అని చెప్పలేరు పంపం అని అంటే అల్లుడు కోపం వచ్చి వెళ్ళిపోతాడేమో అని లోలోపల భయపడిపోతూ ఎలా అల్లుడికి నచ్చచెప్పి ఆ కాస్త అడ్డంకి తీర్చేసి పంపటమో ఆ రాత్రి అంతా ఆలోచిస్తూ వుండిపోయారు.

గోపీకి జ్యోతిని మళ్ళీ ఒకసారి చూడాలనీ కబుర్లు చెప్పాలనీ యెన్నెన్నో కోరికలు త్వరపెడుతున్నాయి. జ్యోతి నావైపు అలా భయంగా చూస్తుందెందుకు? బహుశా పెళ్ళప్పుడూ తర్వాత కఠినంగా ప్రవర్తించినందుకు గాయపడి వుండచ్చు అభయాన్ని పోగొట్టాలి. జ్యోతిని నాదాన్ని చేసుకోవాలి. ఎన్నెన్నో ఆలోచనలు! కంటి మీద కునుకు రావటంలే...

జ్యోతి తమలపాకుల చిలకలు పట్టుకొని వచ్చి గోపీ కుర్చీ దగ్గర పళ్లెం పెట్టి మెల్లగా వెళ్ళిపోతుంటే చటుక్కున చెయ్యి పట్టుకొని ఆపాడు.

'జ్యోతీ....నీతో మాట్లాడాలి కూర్చో'

జ్యోతి చెయ్యిమెల్లగా విడిపించుకోవాలని ప్రయత్నిస్తున్నా గోపీ వదల్లేదు. మెత్తగా వున్న ఆచేయి స్పర్శ అతనిలో యెన్నో కోర్కెలని రేపుతోంది ఈజీఛైర్‌లో లేచి కూర్చుని తన ప్రక్కనే మరో కుర్చీలో కూర్చోమన్నాడు జ్యోతి తల వంచుకొని బొమ్మలాగా కూర్చుంది. జ్యోతి ముఖంలోకి తదేకంగా చూస్తూ "జ్యోతి నిన్ను తీసుకు వెళ్ళటానికే వచ్చాను. నాకు హోటల్ భోజనం పడటంలేదు మరి నీకు వంట చెయ్యటం వచ్చా?'

జ్యోతి తలెత్తి చూడలేదు. జవాబు చెప్పలేదు.

"పోనీలే— మనవెంట అమ్మమ్మని తీసుకు వెడదాం. నీకేం ఇబ్బందిలేదు. సరేనా"

"........... ....."

ఎల్. డి. సి. ———

* ఆఫీసులోని ఫైళ్ళకు ఈయన్ని చూస్తే అత్యంత అభిమానం. గడియారం మాత్రం ఈయన చూసినప్పుడల్లా వెనక్కు తిరుగుతుంది.

జ్యోతి మౌనం అతనిలోని హుషారుని చంపేస్తోంది. అయినా కొంతం తెచ్చుకుంటూ మళ్ళీ అన్నాడు. "నాదగ్గరికి రావటం నీకు ఇష్టంలేదా? నోటితో చెప్పాలి''.

''.....................''

''నాకు జవాబు కావాలి. నువ్వు చెప్పకుంటే ఇక్కడే వదిలేసి వెళ్ళిపోతాను.''

''.....................''

''మాటలురావా!'' కోపాన్ని అణుచుకుంటున్నాడు.

''.....................''

' బొమ్మల పెళ్ళి చేయిస్తూ పెళ్ళివారమండీ అంటూ పాటలు పాడగలవుగానీ నాతో ఒక మాట మాట్లాడ లేవా? పోనీ నీ బొమ్మలు కూడా తెచ్చుకో. అక్కడ పెళ్ళిళ్ళు చేయద్దువుగానీ.'' కచ్చిగా అన్నాడు.

''మానేశాను'' మెల్లగా అంది.

అమ్మయ్య అంట పలికింది. ఇంక పర్వాలేదనుకుని ''అయ్యో యెందుకు మానేశావ్'' సానుభూతి కురిపించాడు.

''నేపెద్దదాన్ని అయానుగా అందుకు. ఇంక గోపీ అడిగిన ప్రతి మాటకీ జవాబిచ్చేసింది. జ్యోతిని దగ్గఱగా లాక్కుని హృదయానికి హత్తుకున్నాడు.

గోపీ వెళ్ళాలన్నట్లుగా మరునటిరోజు వెళ్ళలేకపోయాడు. మూడో రోజు రైలుకి బయలుదేరాడు. అయితే తల్లిదండ్రులు దగ్గరికి కాక తన వుద్యోగం వూరికే సరాసరి టికెట్టు తీసుకున్నాడు.

రైల్వే స్టేషనుకి అత్తమామలు జ్యోతి స్నేహితులూ వచ్చి వీడ్కోలిచ్చారు. రైలు కదులుతోంది. జ్యోతి కళ్ళ నుంచి కన్నీటి ముత్యాలువర్షిస్తున్నాయి. అందరూ కళ్ళు తుడుచుకుంటూ వీడ్కోలిస్తూంటే గోపీ మనస్సు మూలిగింది. "ఇందరి ఆత్మీయుల మధ్యనుంచి వేరుచేసి దూరంగా తీసుకు వెళ్ళిపోతున్న నేను ఎంత కఠినుడిని. అనుకుంటూ జ్యోతి దగ్గరగా వచ్చి కూర్చున్నాడు. జ్యోతి వెక్కి వెక్కి యేడుస్తూ ముఖం రెండు చేతుల్లోనూ కప్పు

యు. డి. సి.

- ఆఫీసులోని కొన్ని ఫైళ్ళకు మాత్రమే యీయనంటే ఇష్టం. పట్టుకున్నాయా వదలిపెట్టవు. ఈయన చూసినప్పుడల్లా గడియారం కొంచం త్వరగా తిరుగుతున్నట్లనిపిస్తుంది.

కుంది. ఆమెని దగ్గరకి తీసుకుని ప్రేమగా "జ్యోతీ! ఇంక ఒక్క రోజు కూడా నువ్వు దగ్గర లేకుండా వుండను. వుండలేను. మరి నువ్వు ఇంక ఏడుపు మానేసి కబుర్లు చెప్పు. వూ....సిగ్గు నిన్న రాత్రితోనే పోయింది. ఇటువైపు చూడు. మన సంసారంలో ఎలావుండాలో 'శెలవుల్లో ఏఏ సినిమాలూ షికార్లూ వెళ్ళాలి లిస్టు తయారు చెయ్యి' అంటూ జ్యోతిని దగ్గరగా హత్తుకున్నాడు. జ్యోతి అతని పరిష్వంగంలో మైమరచి పోయింది.

ఇంక గోపీకృష్ణ తల్లి శాంతమ్మ తండ్రీ మేనమామా గోపి కోసం ఎదురు చూస్తున్నారు. కోడలికోసం ఆతురత పడి పోతోంది శాంతమ్మ. మేనమామ మాత్రం అర్థంకాక కాలుగాలిన పిల్లిలా వాకిలీ ఇల్లూ తెగ తిరుగుతున్నాడు. కొడుకు కోసం యెదురు చూస్తుంటే అతను కాక అతను రాసిన వుత్తరం అందింది. మేనమామ ఆంగారుగా చింపాడు కవరు.

మామయ్యా!

ఇక్కడకొచ్చి జ్యోతిని చూసేసరికి నా అభిప్రాయలూ ఆలోచనలూ తల్లక్రిందు లయాయి. ఈ అందాల బొమ్మని తీరా మీ దగ్గరికి తీసుకొస్తే నీవు నన్ను యేడిపించి యేడిపించి వదులుతావు అని తెల్సు. నా వెంట పంపరనీ తెల్సు. నేవద్దన్నానన్నందుకు నాకు గుణపాఠం చెప్తారనీ తెల్సు. అందుకే నీ యెత్తుకి పైయెత్తు వేసి మామగారి మనస్సుకి బాధకలక్కుండా ఆ కాస్త అడ్డంకూ తీర్చేసుకొని జ్యోతిని నావెంట వుద్యోగం వూరు తీసుకు వెళ్ళి పోతున్నాను. మరి అమ్మకి నాన్నగార్కి నచ్చ చెప్పే బాధ్యత నీదే. అమ్మ కోపం పోగానే వెంటపెట్టుకుని నా దగ్గరికి తీసుకురా. ఏం....వస్తావుగా అమ్మకీ నాన్నగార్కి ముఖ్యంగా అమ్మమ్మకి నమస్కారాలు. మరి నీకేం చెప్పాలో తెలియదు.

ఇట్లు నీ మేనల్లుడు గోపి

వుత్తరం సాంతంగా విన్న శాంతమ్మ తండ్రీ ఆ....అంటూ నోరు తెరిచేశారు.

"అక్కయ్యా! బావగారూ వాడు నా మేనల్లుడండీ ఆ ... మేనల్లుడు" అంటూ గర్వంగా మీసం మెలేస్తూ పెద్దగా నవ్వేశాడు మేనమామ. *

మనవి ——————————

● కథలు. నవలలు గేయాలు, కార్టూనులు, జోక్స్ జ్యోతికి పంపేవారు అవి ప్రచురణకు పనికిరాని పక్షంలో త్రిప్పి పంపుటకు తగినన్ని స్టాంపులున్న కవర్లు జత చేసి పంపవలసినదిగా కోరుతున్నాము.

—మేనేజర్.